☎ 08857-227958

Z. మేడపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి.,
నెం. డి. 1751
ద్వారపూడి - మండపేట మండలం, తూ॥గో॥జిల్లా.

లక్ష్మి వీరభద్రరావు
అధ్యక్షులు
సెల్ : 99891 05947

తోట వెంకట రామయ్య
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
సెల్ : 94916 85508

తేది : 03-08-2014

# జెడ్. మేడపాడు పి.ఎ.సి.యస్. సక్సెస్ స్టోరీ

జెడ్. మేడపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ది. 28-07-1977 న రిజిస్ట్రేషన్ కాబడి ది. 01-08-1977 న వ్యాపారం ప్రారంభించబడినది. సంఘము జెడ్. మేడపాడు, ద్వారపూడి, వేములపల్లి, చిన ద్వారపూడి గ్రామముల పరిధిని కలిగియున్నది. సంఘము ప్రారంభము నుండి రైతులకు క్రెడిట్ మరియు నాన్ క్రెడిట్ సర్వీసులు అందించడంలో మంచి పాత్ర పోషించియున్నది. ఈ సంఘ పాలకవర్గాల సహకారం సిబ్బంది కృషి అభివృద్ధికి తోడ్పడినది. సంఘము 2007-2008 నుండి సంఘ ప్రగతిని ఈ క్రింది విధముగా సమీక్షించవచ్చు. సంఘము 2007-08 సంవత్సరమునందు రూ. 3970/- లాభాన్ని ఆర్జించియుండగా 2013-14 సంవత్సరానికి 8.50 లక్షలు లాభాన్ని ఆర్జించుచున్నది. భారత ప్రభుత్వం వారు 2007 వ సంవత్సరంలో ఋణమాఫీ ప్రకటించిన సంవత్సరం తప్ప ప్రతీ సంవత్సరము లాభార్జనలో నడుచున్నది.

రూ. లక్షలలో

| | 2007-08 | 2008-09 | 2009-10 | 2010-11 | 2011-12 | 2012-13 | 2013-14 |
|---|---|---|---|---|---|---|---|
| షేరుధనము | 17.14 | 19.67 | 23.64 | 30.41 | 40.26 | 44.99 | 49.43 |
| డిపాజిట్లు | 04.15 | 13.55 | 57.37 | 72.74 | 114.54 | 121.41 | 121.02 |
| రిజర్వులు | 08.78 | 19.58 | 15.40 | 26.33 | 17.16 | 40.31 | 22.17 |
| బారోయింగ్సు | 195.50 | 210.71 | 249.54 | 323.46 | 410.43 | 454.18 | 497.28 |
| ఇన్వెస్ట్‌మెంట్లు | 21.53 | 33.74 | 39.89 | 47.26 | 100.65 | 120.81 | 142.59 |
| సభ్యుల అప్పులు | 195.59 | 214.93 | 268.30 | 358.88 | 428.02 | 476.77 | 525.87 |
| నాన్‌క్రెడిట్ వ్యాపారము | 27.52 | 58.65 | 58.97 | 77.70 | 129.95 | 108.81 | 116.14 |
| నికర లాభము | 0.04 | (-) 6.75 | 7.32 | 4.50 | 7.97 | 8.33 | 8.50 |
| ఆడిట్ తరగతి | B | C | B | A | A | A | A |
| నిరర్ధక ఆస్థులు | 3.73 | 17.61 | 3.37 | 2.67 | Nil | Nil | Nil |

☎ 08857-227958

Z. మేడపాడు ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి.,

నెం. డి. 1751

ద్వారపూడి - మండపేట మండలం, తూ॥గో॥జిల్లా.

లక్ష్మి వీరభద్రరావు
అధ్యక్షులు
సెల్ : 99891 05947

తోట వెంకట రామయ్య
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
సెల్ : 94916 85508

తేది : 03-08-2014

**మెంబర్లు, షేరుధనము:** సంఘము 2007-08 నాటికి 6214 మంది సభ్యులను కలిగియుండగా ప్రస్తుతం భూమి కలిగి రూ.300/-లు షేరుధనము కలిగియున్న సభ్యులను మాత్రమే మెంబర్లుగా పరిగణించవలసినదిగా సంఘ బైలా ప్రకారం మహాజన సభలో తీర్మానించగా ప్రస్తుతం 2013-14 సంవత్సరం నాటికి 1172 మంది మెంబర్లు ఉన్నారు. 2007-08 నాటికి షేరుధనము 17.14 లక్షలు కలిగియుండి ప్రతీ సంవత్సరం అభివృద్ధి నమోదు చేసుకుని 2013-14 నాటికి 49.43 లక్షలు మెంబర్ల షేరుధనము కలిగియున్నది. ఇందు సభ్యుల పాత్ర పెరిగినట్లు తెలియుచున్నది.

**డిపాజిట్లు:** సంఘము 2007-08 నాటికి 4.15 లక్షలు డిపాజిట్లు కలిగి 2013-14 నాటికి 121.02 లక్షలు డిపాజిట్లు సేకరించి డిపాజిట్ల సేకరణలో కూడా అభివృద్ధి సాధించినది. అంతే కాకుండా సంఘము నందు అప్పు గల అందరి మెంబర్లకు సేవింగ్సు ఖాతాలు ప్రారంభించబడి సేవింగ్సు ఖాతాలో నిల్వ 2013-14 నాటికి 8.51 లక్షలు సేవింగ్సు డిపాజిట్ కలిగియున్నది. సంఘమునకు సేవింగ్సు డిపాజిట్‌పై తక్కువ వడ్డీ రేటు చెల్లించడం వలన సంఘమునకు ఈ నిధులు ఎంతో ఉపయోగపడుచున్నవి.

**బారోయింగ్సు:** సంఘము 2007-08 నాటికి సెంట్రల్ బ్యాంకు అప్పులు 195.50 లక్షలు కలిగియున్నది. 2013-14 నాటికి సెంట్రల్ బ్యాంక్ అప్పులు 497.27 లక్షలకు చేరుకుని సంఘమునందు గల మెంబర్లకు అప్పులు మంజూరు చేయుటకు దోహద పడినవి.

**రిజర్వులు:** 2007-08 నాటికి 8.78 లక్షలు రిజర్వులు కలిగి 2013-14 నాటికి 21.40 లక్షలకు చేరుకున్నది. ఈ రిజర్వుల నిధులతో నాన్‌క్రెడిట్ వ్యాపారము చేయుటకు ఉపయోగపడుచున్నవి.

**ఇన్వెస్టుమెంట్స్:** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నందు 2007-08 నాటికి 21.53 లక్షలు డిపాజిట్లు ఉండగా అవి 2013-14 నాటికి 142.59 లక్షలకు వృద్ధి చెందడం జరిగినది. ఇది ప్రతి సంవత్సరము పెరుగుదల నమోదు చేసుకున్నది.

Contd..3

☎ 08857-227958

**Z. మేడపాడు ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి.,**

నెం. డి. 1751

ద్వారపూడి - మండపేట మండలం, తూ॥గో॥జిల్లా.

లక్ష్మి వీరభద్రరావు
అధ్యక్షులు
సెల్ : 99891 05947

తోట వెంకట రామయ్య
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
సెల్ : 94916 85508

తేది : 03-08-2014



**సభ్యుల అప్పులు:** సంఘము 2007-08 నాటికి 195.59 లక్షలు మెంబర్లకు అప్పు ఇచ్చియుండగా అవి 2013-14 నాటికి 525.87 లక్షలు కలిగియున్నవి. సంఘమునకు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు వారు కల్పించే స్వల్ప మరియు దీర్ఘకాలిక అప్పులే కాకుండా సంఘ సొంత నిధుల నుండి రైతులకు ఎరువులు, పురుగుమందులపై ఋణాలు మరియు డిపాజిట్లపై ఋణాలు కూడా మంజూరు చేయుట జరుగుచున్నది. 2013-14 లో నాబార్డు వారు సంఘమును బహుళార్ధ సేవా సంఘముగా ఎంపిక చేసి బంగారు నగలపై అప్పులిచ్చుటకు ఋణసౌకర్యం కల్పించబడినది. మరియు నాన్ అగ్రికల్చరల్ ఋణములు సంఘ ఏరియాలో కల్పించుటకు బహుళార్ధ సేవా సంఘములో భాగంగా ఋణ సౌకర్యం కల్పించాలని నాబార్డు వారికి ప్రపోజల్స్ సమర్పించుట జరిగినది. ఇందులో స్వంత నిధులతో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల్పై ఋణ సౌకర్యం కల్పించడంలో పాలకవర్గం సిబ్బంది ప్రధానపాత్ర పోషించడం అభినందనీయం.

**నాన్‌క్రెడిట్ వ్యాపారం:** సంఘము 2007-08లో 27.52 లక్షల వ్యాపారం చేయగా అది ప్రతి సంవత్సరం వృద్ధిచెంది 2013-14 నాటికి 116.14 లక్షలకు చేరుకున్నది. 2007-08లో ఎరువులు వ్యాపారం మాత్రమే చేయగా 2013-14 నాటికి ఎరువులు, పురుగుమందులు, విత్తనములు కూడా సరఫరా చేయడం జరుగుచున్నది. సంఘము నాన్ క్రెడిట్ వ్యాపారములో ప్రతి సంవత్సరం 2 నుండి 3 లక్షలు గ్రాస్ ప్రోఫిట్‌ను ఆర్జించుచున్నది. అంతే కాకుండా నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు, విత్తనములు రైతులకు అందించుచున్నందున సంఘ అభివృద్ధితో పాటు రైతులు కూడా అభివృద్ధి పథంలో ఉన్నారు.

Contd..4

☎ 08857-227958
Z. మేడపాడు ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి.,
నెం. డి. 1751
ద్వారపూడి - మండపేట మండలం, తూ॥గో॥జిల్లా.

లక్ష్మి వీరభద్రరావు
అధ్యక్షులు
సెల్ : 99891 05947

తోట వెంకట రామయ్య
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
సెల్ : 94916 85508

తేది : 03-08-2014



**ఇతర సేవలు:** సంఘమునందు ప్రతి సంవత్సరము రెండు, మూడు పర్యాయములు ప్రత్యేక సమావేశములు ఏర్పాటుచేసి ఎరువులు, పురుగుమందులు తదితర విషయాలపై వివిధ కంపెనీల వారితో రైతులకు అవగాహన కల్పించడం జరుగుచున్నది. దీని వలన రైతులు వ్యవసాయంలో మెలకువలు తెలిసుకుని అధిక దిగుబడులకు కృషి చేయుట జరుగుచున్నది.

సంఘము గత 7 సంవత్సరముల నుండి ఉదాహరణగా పరిశీలిస్తే బహుముఖాభివృద్ధి సాధించినది. రైతులకు అవసరమైన క్రెడిట్ నాన్ క్రెడిట్ సేవలు చాలావరకు అందించడంలో ప్రగతి సాధించినది. గత 7 సంవత్సరముల వివరములను పై పట్టికలో ఆడిట్ రిపోర్టు ప్రకారం పొందుపరచబడినవి. 2013-14 సంవత్సరమునకు గాను అన్ఆడిట్ వివరములను మాత్రమే పొందుపరచడమైనది. ప్రస్తుతం సంఘము నాన్క్రెడిట్ వ్యాపారం వృద్ధి చెందే దిశగా పాలకవర్గం వారు సుమారు 20 లక్షల వ్యయంతో ఆఫీసు, స్టోరింగు రూమ్, గొడౌన్ నిర్మాణము చేసియున్నారు. బ్యాంకింగ్ కౌంటరు ఏర్పాటు చేయవలసియున్నది. పాలకవర్గం సిబ్బంది కలిసి డి.సి.సి.బి మరియు డిపార్టుమెంటు వార్ల సహకారంతో నిజాయితీ, నిబద్ధత కలిగి పనిచేయుట జరుగుచున్నది. ఇదే విధముగా సహకార వ్యవస్థలోని అన్ని సంఘాలు పనిచేసి అభివృద్ధిని సాధించి రైతుకు మరింత చేరువు కావాలని ఆశిస్తున్నాము.

తోట వెంకటరామయ్య
ముఖ్య కార్యనిర్వహణాధికారి
జెడ్. మేడపాడు పి.ఎ.సి.యస్, ద్వారపూడి